# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 23.9.2014.

కొత్తగూడెం, మణుగూరులలో జెన్‌కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణ బాధ్యతను భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్‌కు (బిహెచ్ఇఎల్) అప్పగిస్తూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు. జెన్‌కో సిఎండి డి.ప్రభాకర్ రావు, బిహెచ్ఇఎల్ సిఎండి బిపి.రావు, డైరెక్టర్ అతుల్ సోక్తి, సచ్చిదానందం, అజయ్ తదితరులతో ముఖ్యమంత్రి సచివాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. తెలంగాణలో విద్యుత్ కొరతను అధిగమించేందుకు కొత్తగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం శరవేగంగా జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో విశేష అనుభవం, అపార నైపుణ్యం వున్న బిహెచ్ఇఎల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను త్వరగా నిర్మిస్తుందని నమ్మకం వుందని ముఖ్యమంత్రి అన్నారు. కొత్తగూడెంలో 800 మెగావాట్లు, మణుగూర్‌లో 1080 మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి బిహెచ్ఇఎల్ కు ఎంఒయు రూట్‌లో అనుమతులు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మణుగూర్ ప్లాంట్‌ను రెండేళ్లలో, కొత్తగూడెం ప్లాంట్‌ను మూడేళ్లలో నిర్మిస్తామని ఈ సందర్భంగా బిహెచ్ఇఎల్ అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందుతాయి కాబట్టి, ఇంకా వీలైనంత త్వరలో నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. వచ్చే మూడేళ్లలో 6000 మేగావాట్ల విద్యుత్‌ను అందుబాటులో కి తేవాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ ఆరువేల మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం పనులను కూడా అవసరమైతే బిహెచ్ఇఎల్‌కే అప్పచెప్పాలని తెలంగాణ జెన్‌కో సిఎండిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-2 తేదిః 23.9.2014.

తెలంగాణలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కార్యక్రమాలను విస్తరించడానికి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ఎయిర్ మార్షల్ రమేష్ రాయ్, ఎయిర్ కమాండర్ సురేష్ బద్యాల్ తదితరులు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసారు. అదిలాబాద్ పట్టణ శివారులో తమకు ఇప్పటికే 370 ఎకరాల స్థలం వుందని, తమ కార్యక్రమాలు విస్తరించుకోవడానికి, ఎయిర్ స్ట్రిఫ్ నిర్మాణానికి మరో 1600 ఎకరాల భూమి కావాలని ముఖ్యమంత్రిని వారు కోరారు. ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించారు. అదిలాబాద్,నిజమాబాద్ జిల్లాల మ్యాప్‌లను క్షుణ్ణంగా పరిశీలించి స్థలాన్వేషణ జరిపారు. ఎయిర్‌ఫోర్స్ అధికారులు కోరుకున్న విధంగా స్థలం అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే అనేక రక్షణ సంబంధ కార్యకలాపాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో అవి మరింత పెరుగుతాయన్నారు. డిఆర్‌డిఓ, బిడిఎల్, మిథాని లాంటి సంస్థలు ఉన్నాయని గుర్తు చేశారు. రక్షణ రంగానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-3 తేదిః 23.9.2014.

తెలంగాణలో కొత్తగా 4442 మంది అసిస్టెంట్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మంగళవారం అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై సంతకం చేశారు. గ్రామాలలో వ్యవసాయదారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడానికి, సకాలంలో రైతులకు సహాయకారులుగా అందుబాటులో వుండటానికి ఎక్స్‌టెన్షన్ అధికారులను నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ డిప్లొమా చేసిన నిరుద్యోగ యువకులకు దీనివల్ల ఉద్యోగావకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. తెలంగాణలో నిరుపయోగంగా మారిన ఆదర్శ రైతు వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ఎక్స్‌టెన్షన్ అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 16,841 మంది ఆదర్శ రైతులను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-4 తేదిః 23.9.2014.

తెలంగాణలో హార్ట్ ఇనిస్టిట్యూట్ (గుండె వ్యాధుల చికిత్స సంస్థ) స్థాపించడానికి ప్రపంచ ప్రఖ్యాత బేలర్ కంపెనీ ముందుకు వచ్చింది. కంపెనీ ప్రతినిధులు డేవిడ్ బ్రౌన్, డా.టెర్రి హీత్, జిమ్ రియల్లి తదితరులు ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు తో కలిసి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు మంగళవారం తమ నిర్ణయాన్ని చెప్పారు. బేలర్ కంపెనీకి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ముఖ్యమంత్రి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని కోరారు. రూ. 600 కోట్ల పెట్టుబడితో పెట్టే ఈ సంస్థ వల్ల 1000 మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-5 తేదిః 23.9.2014.

ఇటీవల ఖమ్మం జిల్లా కుక్కునూర్‌లో దాడికి గురైన అశ్వారావు పేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అదే జిల్లాకు చెందిన కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్, వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్, ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యలతో కలిసి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వద్దకు వచ్చారు. తనపై ఏలూర్ ఎంపి మాగంటి వెంకటేశ్వర్లు నాయకత్వంలో దాడి జరిగినట్లు చెప్పారు. సెప్టెంబర్ 18న కుక్కునూర్‌లో జరిగిన దాడి వివరాలను చెప్పారు. తనపై జైఆంధ్ర నినాదాలు చేస్తూ దాడి చేశారని చెప్పారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ దాడిని ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని హామినిచ్చారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–6 తేదిః 23.9.2014.

ముస్లిం వధువులకు ప్రభుత్వం తరపున రూ. 51 వేల ఆర్థిక సహాయం అందించే పథకానికి ‘‘షాదీ ముబారక్’’ అనే పేరును ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఖరారు చేశారు. నిరపేద ముస్లింలు తమ పిల్లల పెళ్లిల్లు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ప్రభుత్వమే పెళ్లి పెద్దగా వ్యవహరించి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–7 తేదిః 23.9.2014.

హైదరాబాద్ నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు దృష్టికి తెచ్చేందుకు ఎంపి అసదుద్దిన్ ఒవైసి సచివాలయ వచ్చారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రస్తావించారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని అందులో భాగంగా హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిదిలోని సమస్యలను పరిష్కరిస్తామని హామినిచ్చారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-8 తేదిః 23.9.2014.

రైతుల పంట రుణాలను మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో పాటు తక్షణం మొదటి విడత రుణాలను కూడా చెల్లించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు కృతజ్ఞతలు తెలిపారు. సచివాలయంలో డిప్యూటి సిఎం మహమూద్ అలీ, మంత్రులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఈటెల రాజేందర్, హరీష్‌రావు, కెటి.రామారావు, డిప్యూటి స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, ఎంపిలు కె.కేశవరావు, కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు జలగం వెంకట్రావ్, రామలింగారెడ్డి, జీవన్‌రెడ్డి కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. రుణ మాఫీ పథకం వర్తింపు కావడంతో రైతులంతా ఎంతో సంతోషంగా వున్నారని ముఖ్యమంత్రికి వారు చెప్పారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడం పట్ల ముఖ్యమంత్రి కూడా సంతోషం వ్యక్తం చేశారు. రుణ మాఫీ విషయంలో బ్యాంకర్లతో మాట్లాడటం, విధి విధానాలు రూపొందించడం, ఇతరత్రా ప్రయత్నాలు చేసిన మంత్రి వర్గ ఉప సంఘాన్ని, అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం